**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.06-2018.**

# రోడ్డు ప్రమాదం కేసులో కారు డ్రైవర్‌కు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 2018 సంవత్సరంలో నమోదైన **క్రైం.నెం.277/2018 సెక్షన్ 337 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, పార్క్ రోడ్డు, ఒన్‌టౌన్‌కు చెందిన కాజా దత్త ప్రసాద్ సాయి పృద్వీ(22)కు ది.22.06.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడికి రూ.700/-ల జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రకాశం జిల్లాకు చెందిన సంద్రపాటి మరియ బాబు(26) విజయవాడ వచ్చి ప్రస్తుతం సెంటినీ హాస్పటల్‌లో అసిస్టెంట్ సర్జిన్‌గా పని చేస్తుండగా ది.11.05.2018వ తేది మధ్యహ్నం విజయనగర కాలనీ నుండి తనకు ఉన్నటువంటి ఎపి27బిఎల్2172 గల బైకుపై బయలుదేరి గాయత్రి నగర్ రెండవ లైను నుండి లింగమనేని గెస్ట్‌హౌస్ వైపు వెళ్ళుతుండగా నాలుగు రోడ్ల కూడలి వద్దకు వచ్చు సరికి అలంకార్ మరథాన్ చెర్చి వద్దకు వచ్చు సరికి ఎదురుగా వస్తున్న తెలుపు రంగు కారు ఎపి16డిఎఫ్1064 నడుపుతున్న కారు డ్రైవర్ స్పీడుగా, అజాగ్రత్తగా, హారను కొట్టకుండా ఎడమవైపున గ్రుద్దగా మరియ బాబు బైకుతో సహా క్రింద పడిపోగా ఎడమ కాలికి గాయం అవ్వడం జరిగింది. అంతల తన స్నేహితుని సహాయంతో సెంటినీ హాస్పటల్‌లో జాయిన్ చేయగా, హాస్పటల్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మాచవరం ఎస్.ఐ శ్రీ సతీష్ కుమర్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడిగా ఉన్న విజయవాడ, పార్క్ రోడ్డు, ఒన్‌టౌన్‌కు చెందిన కాజా దత్త ప్రసాద్ సాయి పృద్వీ(22) ది.22.06.2018న కోర్టులో నేరం ఒప్పుకున్నందున, 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి ఎన్.సరస్వతి గారు నిందితుడికి రూ.700/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---